ప్రజాజ్యోతి

ఆదివారం । 21 । ఏప్రిల్ । 2024

ఖమ్మం

## బిఆర్ఎస్‌కు శ్వాస, ఊపిరి, పునాది కార్యకర్తలే

- ఎంపీ రవిచంద్ర



### బిఆర్ఎస్ అభ్యర్థి నామా ను అత్యధిక ఓట్లతో

# గెలిపిద్దాం



ఏన్కూర్ – ఏప్రిల్ 20. ప్రజాజ్యోతి

ఖమ్మం ఎంపీ బి.ఆర్.ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావును అత్యధిక ఓట్లతో గెలిపించాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. శనివారం ఏన్కూరులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతూ నామా నాగేశ్వరరావును గెలిపిద్దాం అని అన్నారు. కొంతమంది నాయకులు తల్లి లాంటి పార్టీని వదిలి వెళ్లారని, కార్యకర్తలు మాత్రం బలంగా ఉన్నారన్నారు. పార్టీకి శ్వాస, ఊపిరి,పునాది కార్యకర్తలే అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం పోయి, సంక్షోభ రాజ్యం వచ్చిందన్నారు. కాంగ్రెస్ వద్దు కెసిఆర్ ముద్దు అని అన్ని వర్గాల ప్రజలు అంటున్నారని అన్నారు. భారీ మెజారిటీతో నామాను గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అలవి కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని,రుణమాఫీ, రైతుబంధు, విద్యుత్, సాగు, త్రాగునీరు, గిట్టుబాటు ధర జాడనే లేదన్నారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్లాల్, ఏన్కూర్ జడ్పిటిసి బాదావత్ బుజ్జి, ఎల్లంకి సత్యనారాయణ, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, మోహన్ రావు,బాదావత్ బాలాజీ, హరికృష్ణ, పుల్లయ్య, ఎలుగోటి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పోస్టర్ ఆవిష్కరించిన ..

### వడదెబ్బ నుండి రక్షణ సూచనల పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతం

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి

ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో వడదెబ్బ నుండి రక్షణ సూచనలపై రూపొందించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల మధ్యలో అత్యవసరం అయితే తప్ప ఎండలో తిరగవద్దని, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆశ, ఎ.ఎన్. ఎం. ల వద్ద, అంగన్ వాడీలలో ఓ.అర్.ఎస్. ద్రావణం అందుబాటులో ఉంచినట్లు, పి.హెచ్.సి. ల యందు ఓ.ఆర్.ఎస్. ద్రావణం, ఐ.వి. ఫ్లూయిడ్స్ అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతిరోజు సరిపడ త్రాగునీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు, టోపిని, సన్నని లేత రంగు కాటన్ వస్త్రాలను ధరించాలని, ద్విచక్ర వాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చున్నారు. వేడి ఎక్కువగా




# సైబర్ నేరగాళ్ల అరెస్టు

### రిమాండ్ కు పంపిన క్రైమ్ బ్రాంచ్ పోలీసులు : పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం క్రైమ్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)

నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకొని మోసాలు చేస్తున్న ఇద్దరు సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నల్గొండ జిల్లాకు చెందిన పారేపల్లి సాయి కృష్ణ ఏ సాయి 26 సం,, అతని సహచరుడు పెట్రోల్ బంక్‌లో ఉద్యోగి అయిన రావులపాటి శివ, 21 సం, ఇద్దరు నిందుతులు హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్‌లో నివాసం వుంటూ.. వెబ్‌సైట్‌లో వివిధ ఇంజినీరింగ్ కాలేజీల హెచ్‌ఓడీల సంబంధించిన ఫోన్ నెంబర్లు



# సైబర్ నేరగాళ్ల అరెస్టు

(మొదటి పేజి తరువాయి)

సేకరించి %నూణ% లకు ఫోన్ చేసి తమ పాత విద్యార్థిగా, %×దీవీ% కంపెనీలో ఉద్యోగం చేసినట్లుగా పరిచయం చేసుకుని కాలేజ్ విద్యార్థులకు పలు మల్టీనేషన్ కంపెనీలలో బ్యాక్ డోర్ ఉద్యోగ అవకాశం కల్పిస్తాని నమ్మించారు. కాలేజ్ హెచ్ వో డి లు సైతం వారి మాయలో పడి ఐటి కంపెనీలో ప్లేస్మెంట్ కోసం ఈ ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని సైబర్ నేరగాళ్ల ఇచ్చిన ఫోన్ నెంబరును అయా కాలేజ్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు. నిరుద్యోగ యువత/విద్యార్థులు కాలేజ్ హెచ్ వో డి లు ఇచ్చిన నెంబర్ కావడంతో నిర్భయంగా ఫోన్ నెంబర్ కు కాల్ చేశారు. విద్యార్థులకు ఉద్యోగం ఆశ చూపి వల వేసిన సైబర్ నేరగాళ్లు ముందుగా 35 వేలు చెల్లించాలని, కంపెనీ జీతం వచ్చిన తరువాత మరో 35 చెల్లించాలని నమ్మించి మోసం చేయడం మొదలుపెట్టారు. ఖమ్మం కు చెందిన ఇద్దరు యువతల నుండి 70 రూపాయలు %ఖూ×% పే ద్వారా చెల్లించారు. తదుపరి రోజు ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో మోస పోయినట్లు గుర్తించిన బాధితులు మార్చి 27 న చేసిన ఫిర్యాదుతో క్రైమ్ నెంబరు 04/2024 %ఖ/ూ. 420 ఖ్గాజ ఒ% సెక్షన్. 66(డి)ఐటీ చట్టం ప్రకారం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. విచారణ చేపట్టిన సైబర్ క్రైమ్ పోలీసులకు ఖమ్మంతో పాటు కరీంనగర్, నల్గొండ, హైదరాబాదు, జగిత్యాల, గుంటూరు, రాజమండ్రి జిల్లాలో సుమారు 50 మంది బాధితులు వున్నట్లు గుర్తించామని తెలిపారు. బెట్టింగ్‌కు, జల్సాలకు అలవాటు పడిన నిందుతులను చాకచక్యంగా ఖమ్మం కొత్త బస్టాండులో ఏప్రియల్ 18 న అదుపులోకి తీసుకొని ఏప్రియల్ 19న రిమాండ్ కు తరలించామని తెలిపారు. ఈ తరహ సైబర్ మోసాగాళ్లు ఎక్కడ కనిపించారని, చేసే ఫోన్ నెంబరుతో బ్యాంక్ అకౌంట్లు, ఫోన్ పే, గూగుల్ పే,%ఖూ×% అకౌంట్లు వుండవని తెలిపారు. సమయానుకూలంగా వ్యాపారుల దగ్గరకు వెళ్లి పలు వ్యాపారాలు చేస్తున్నట్లు నమ్మించి ఫోన్ లో నెట్‌వర్క్ సమస్య వుందని, ఫ్రెండ్స్ %ఖూ×% ద్వారా డబ్బులు మీ అకౌంట్ పంపిస్తారని, మీదగ్గర నుండి క్యాష్ ఇవ్వగలరని నమ్మించి నగదు తీసుకొని వెళ్తుంటాడని తెలిపారు. నిందితుల నుంచి మూడు సెల్ఫోన్లను, లక్ష పది వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు. ఇలాంటి సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు. సైబర్ క్రైమ్ మొదటి కేసు సమర్థవంతంగా చేధించిన సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణీంద్ర,సిఐ శివ కుమార్, ఎస్సైలు రంజిత్, విజయకుమార్ ను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## పోస్టర్ ఆవిష్కరించిన..

(మొదటి పేజి తరువాయి)

ఉండే సమయంలో వంట చేయడం మానుకోవాలనీ, వంట ప్రదేశాన్ని తగినంతగా గాలి, వెలుతురు ఆడడానికి తలుపులు, కిటికీలను తెరవాలని, ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బోనేటెడ్ శీతల పానీయాలు, పెద్ద మొత్తంలో చక్కెరతో కూడిన పానీయాలను నివారించాలని, ఇవి వాస్తవానికి ఎక్కువ శరీర ద్రవాన్ని కోల్పోవడానికి లేదా కడుపు నొప్పికి దారి తీయవచ్చని అన్నారు. అధిక మాంసకృత్తులు కలిగిన ఆహారాన్ని , నిల్వ ఆహారాన్ని తినవద్దని, నిలిపి ఉంచిన వాహనంలో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలివేయవద్దని, వాహనం లోపల ఉష్ణోగ్రత పెరిగి ప్రమాదకరంగా మారవచ్చని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో వడదెబ్బ నుండి రక్షణ సూచనలతో ఉన్న ఇట్టి పోస్టర్లు ప్రదర్శించాలని, బస్సు డ్రైవర్లకు, కండక్టర్లకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. అధిక చమట, దాహం, బలహీనత, తల తిప్పడం, కండరాలు పట్టేయడం వంటి లక్షణాలు వున్నచో వడదెబ్బగా భావించి సమీప ఆరోగ్య కేంద్రం తీసుకెళ్ళడం లేదా 108కు ఫోన్ చేయాలని కోరారు. అదే విధంగా వీరికి సహాయం అందువరకు చల్లని ప్రదేశానికి తరలించాలని, చల్లని నీటితో శరీరాన్ని తుడవాలనీ, వీలైనంత గాలి తగిలే విధంగా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, టీఎస్ ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం పవిత్ర, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సైదులు, ఎస్టీపివో నీలోహన, అధికారులు తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి...!

### వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యుడు: గాయం తిరుపతిరావు



పెనుబల్లి, ఏప్రిల్ 20, (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల పరిధిలోని తాళ్లపెంట గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పని ప్రదేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు ఉపాధి హామీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చి కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే విధంగా చేస్తుందని విమర్శించారు.బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి నిధులు అరకొరగా కేటాయించడం జరిగిందని దీనివలన పని దినాలు తగ్గిపోవడంతో పాటు పని విధానాల్లో మార్పులు తీసుకువచ్చి కూలీల సంఖ్య తగ్గించడం వేతనాలు తగ్గించాలని ప్రభుత్వం చేస్తుందని అన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్, మే, జూన్ మాసాలలో ఉపాధి హామీ కూలీలకు సమ్మర్ అలవెన్స్ కొనసాగించాలని, కోరారు. కూలీలకు 200 రోజులు పని దినాలతో పాటు కనీస వేతనం రోజు కూలి 600 చెల్లించాలన్నారు.

ఉపాధి హామీ కూలీలకు స్లిప్పులతో పాటు వారం వారం డబ్బులు ఇవ్వాలని, పనిచేసే ప్రదేశంలో కూలీలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి కూలీలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తడికమళ్ళ చిరంజీవి, ఆంజనేయులు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



## పేరేపల్లిలో జాతర

### ఉత్సవాలకు సిద్ధమైన గురువమ్మ తల్లి దేవాలయం.

కారేపల్లి,ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి: గురువమ్మ తల్లి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయి, దేవాలయం రంగులతో సిద్ధంగా ఉంది.ప్రతి ఏటా జరిగే ఈ గురువమ్మ తల్లి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో నలుమూలల నుండి రావడం ఆ తల్లి యొక్క కరుణాకటాక్షాలకు నిదర్శనాలు.సింగరేణి మండల పరిధిలోని పేరేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీ గురువమ్మ తల్లి జాతర మహోత్సవములు ఈ నెల 23వ తారీకు మంగళవారం నుండి నిర్వహించబడునని దేవస్థానం కమిటీ నిర్ణయించారు.మంగళవారం నుండి ఆదివారం వరకు జరిగే గురువమ్మ తల్లి జాతర ఉత్సవాల్లో మొదటి రోజైన మంగళవారం అమ్మవారికి పసుపు కుంకుమలతో నిత్య పూజలు ప్రారంభమవుతాయి. తరువాయి రోజులలో రోజు వారీగా జల బిందెలు,అమ్మవారి ఊరేగింపు కళ్యాణం,పూల కప్పర,గ్రామ ప్రభలు,అమ్మవారికి బోనాల సమర్పణ వంటి కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు.వారం రోజులపాటు జరిగే ఈజాతర మహోత్సవంలో భక్తులందరూ విశేషంగా పాల్గొని శ్రీ గురువమ్మ తల్లి అనుగ్రహానికి పాత్రులై,ఆశీస్సులు అందుకొని, కృతార్థులు కావలసిందని దేవస్థాన కమిటీ సభ్యులు కోరారు.

## రికార్డులను తనిఖీ చేస్తున్న జడ్పీ సీఈఓ వినోద్

### ఎంపిడిఓ కార్యాలయాన్ని జడ్పీ సీఈవో సందర్శన.



ముదిగొండ ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి)

మండల కేంద్రమైన ముదిగొండ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని జడ్పీ సీఈవో ఎస్ వినోద్ శనివారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడారు.ఈతనిఖీల్లో త్రాగునీరు సరఫరా వివరములు, పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కేంద్రాల పనులు వివరాలను సమీక్షించారు.కార్యక్రమంలో ముదిగొండ ఎంపిడిఓ యస్ శ్రీధరస్వామి,ఎంపీఓ పి.సూర్యనారాయణ,మండల ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## భాగ్యనగర్ తండాలో బొడ్రాయి ప్రతిష్ట

కారేపల్లి,ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి:

శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ భాగ్యనగర్ తండా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట మహోత్సవములు జరుపబడునని గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు.సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామంలో శ్రీలక్ష్మి,శ్రీ భూలక్ష్మి సహిత శీతల పరమేశ్వరి(బొడ్రాయి),ముత్యాలమ్మ తల్లి,శ్రీ పోతురాజు దేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ నాభిశిల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు వేదమూర్తులైన శ్రీ నోముల ఆదినారాయణ స్వామి ఆచార్య బ్రహ్మోత్సవమున శ్రీ వెంకట స్వామి,శ్రీ మంత్రి జయరాం స్వామి వారి శిష్య బృందంచే సుముహూర్తమున ఈ క్రతువు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శనివారం గ్రామ తోరణం,శక్తి బంధనం వంటి కార్యక్రమాలతో ప్రారంభమై మంగళవారం గ్రామ ఆడబిడ్డలు,మహిళా భక్తులచే బోనాల చెల్లింపు కార్యక్రమాలతో ఈ క్రతవు ముగుస్తుందని తెలిపారు.

# బంధం విజయ మృత దేహానికి ఎమ్మెల్సీ నివాళ

పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు

మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు



బోనకల్, ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి: మండల పరిధిలోని ముష్టికుంట గ్రామానికి చెందిన మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ , బోనకల్లు మండలం బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బంధం శ్రీనివాస్ రావు సతీమని బంధం విజయ(55) ఆకాలంగా మృతి చెందడంతో వారి భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాత మధు సుధన్ , జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు లు ముష్టికుంట గ్రామానికి వచ్చి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో ఆ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, కార్యదర్శి నాగేశ్వరరావు, ఎస్.కె హుస్సేన్, వేమూరి ప్రసాద్, పార ప్రసాదు, గద్దల వెంకటేశ్వర్లు, మొండితోక జయాకర్ , మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు , మధిర మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు , మధిర టౌన్ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వర రావు , మాజీ ఎంపీటీసీ ఇటికాల శ్రీను పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# వినోద్ రావు ఆధ్వర్యంలో బిజెపిలోకి..

ఖమ్మం ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి.

ఖమ్మం రూరల్ మండలం కాచిరాజుగూడెం గ్రామానికి చెందిన సిపిఎం ముఖ్య నాయకులు శనివారం నాడు బీజేపీ లో చేరారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవి అధ్వర్యంలో పార్టీ పార్లమెంటు క్యాంపు కార్యాలయంలో బీజేపీ పార్లమెంటు అభ్యర్థి వినోద్ రావు సమక్షంలో అద్దంకి గురున్నాధం, గోపి, మహేష్, సాయి, వెంకటేష్, హరి, సురేష్, ఉపేందర్, చైతన్య, మహేష్, నర్సింహా, వీరబాబు, హరికృష్ణ, శంకర్, ఏలూరి కిరణ్ మరియు 50 మంది యువకులు నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధికి, పేద బడుగు బలహీన వర్గాలు కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ లో చేరమన్నారు. ఈ సందర్భంగా వినోద రావు మాట్లాడుతూ.... గత ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాలకు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. ఎన్నికల్లో గెలిచిన తరువాత వారి స్వలాభం కోసం చూసుకున్నారే కానీ జిల్లా అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ఈసారి ఖమ్మంలో కమలం జెండా ఎగరడం ఖాయమన్నారు.ఈ సందర్భంగా నున్న రవి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభంజనం మాత్రమే కొనసాగుతుందన్నారు. గిరిజనులకు కేవలం బీజేపీ మాత్రమే న్యాయం చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు భాన్య నాయక్, గజ్జెలశ్రీనివాస్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు సురేష్ నాయక్ రాజీనామా

ఏన్కూరు ఏప్రిల్ 20: ప్రజాజ్యోతి : ఏన్కూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్ పార్టీ క్రియాశీల సభ్యత్వానికి శనివారం రాజీనామా చేశారు.ఆయన గత ఐదు సంవత్సరాల నుంచి పార్టీలో పని చేస్తున్నారు.వ్యక్తిగత, అనివార్య కారణాలతో తాను మండల పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు సురేష్ నాయక్ తెలిపారు. రాజీనామా లేఖను బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ కు పంపించినట్లు ఆయన తెలిపారు.



# వినోద్ రావు విజయానికి స్త్రీ శక్తి శపథం

## బీజేపీ మహిళా సదస్సుకు అపూర్వ స్పందన

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి.
అభ్యుదయవాది, సేవా తత్పరుడు, విద్యాధికుడు అయిన ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయం నియోజకవర్గ అభివృద్ధికి అత్యంత అవసరమని బీజేపీ మహిళా మోర్చా సదస్సులో వక్తలు స్పష్టంచేశారు. ఆయన విజయం కోసం వచ్చే 20 రోజులు ఎడతెగని కృషి చేయాలని నిశ్చయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు స్వచ్ఛందంగా ఈ సమావేశానికి తరలివచ్చారు.
వినోద్ రావు క్యాంపు కార్యాలయ ఆవరణలో శనివారం సాయంత్రం జరిగిన రాష్ట్ర మహిళా మోర్చా శక్తి సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధా పాటిల్, కార్యదర్శులు విజయా రెడ్డి, నందికొండ గీతారెడ్డి తదితరులు ప్రసంగిస్తూ ఈ సారి ఖమ్మంలో కమలం ఖాయమని అన్నారు. గత ప్రభుత్వాలు 14 కోట్ల గ్యాస్ కనెక్షన్స్ మాత్రమే ఇస్తే, మోడీ అధికారంలోకి వచ్చాక 41కోట్ల గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చారని శిల్పా రెడ్డి అన్నారు. అనేక పథకాలు ప్రవేశపెట్టి మహిళా లోకం అభ్యున్నతికి పాటుపడుతున్న ఘనత మోడీదే అని ఆమె అన్నారు. తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ను నమ్మవద్దని రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మహిళలకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ మహిళా మోర్చా కన్వీనర్ సరస్వతి, గిరిజన మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణ మాట్లాడుతూ మహిళాభ్యున్నతి విషయంలో మోదీ ఘనతను యావత్ భారతం కలకాలం గుర్తు ఉంచుకుంటుందని చెప్పారు. మహిళలకు పది లక్షల డ్వాక్రా రుణాలు ఇచ్చిన ఘనత నరేంద్రమోదీకే దక్కుతుంది అన్నారు. మూడు వందల ముప్పై రూపాయలతో రెండు లక్షల మహిళా జీవిత భీమా తీసుకొచ్చిన ఘనత కూడా మోడీదే అని అన్నారు. మహిళా మోర్చా శక్తి సమ్మేళనానికి తరలివచ్చిన వారి ఉత్సాహం చూస్తే బీజేపీ విజయం ఖాయమయ్యిందని మీ అందరి ఆశీస్సులు నాకు ఉండాలని తాండ్ర వినోద్ రావు అన్నారు. మోడీ అనేక వినూత్న పథకాలు ప్రవేశపెట్టి మహిళాభ్యున్నతికి పాటుపడ్డారని ఆయన అన్నారు. గత పది సంవత్సరాలలో ఖమ్మం అభివృద్ధిని అడ్డుకున్న ప్రతిపక్ష పార్టీలు వారంటీ లేని గ్యారంటీలు ఇచ్చాయని, ఈ సారి మీరు వేసే ఓటు ఖమ్మం అభివృద్ధి కి వేస్తున్న ఓటు అని గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పమ్మి అనిత, జిల్లా నాయకురాలు నీలిమ, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల హామీలను వెంటనే
# అమలు చేయాలి

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి.
ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది.ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వచ్చిన వెంటనే 2లక్షల రూపాయల రైతు రుణమాఫీని,రైతుబంధును 15వేలకు, పింఛన్లను 4వేలకు పెంచుతామని, వరి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ గా చెల్లిస్తామన్న కాంగ్రెస్ నాయకులు హామీనివ్వడాన్ని బీఆర్ఎస్ గుర్తు చేసింది. పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇచ్చిన పిలుపు మేరకు ఖమ్మంలోని తెలంగాణ భవన్ లో శనివారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మెర రాంమూర్తి తదితరులతో కలిసి పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని ప్రారంభించారు

## కట్లపాము కాటుతో
# కోమాలోకి వెళ్లిన యువతి

తల్లిదండ్రులు ఆర్థిక సహాయం కొరకు వేడుకోలు.

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి : తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన మాగి వెంకన్న, లక్ష్మి దంపతులకు ఇద్దరు పిల్లలు గోపి, స్పందన అసలే ఎండాకాలం ఇరుకు ఇల్లు, అందులో గుడిసె స్పందన డాబా పై పడుకుందామని వెళ్ళింది అంతే రాత్రి కట్ల పాము కాటువయడం, హాస్పిటల్ జాయిన్ చేయడం జరిగిపోయింది. . రాత్రి మూడు గంటల సమయంలో గాఢ నిద్రలో ఉండగా కట్లపాము కరిచింది, దీంతో వెంటనే అంబులెన్స్ సహాయంతో ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించారు. మెరుగైన వైద్యం చేపించాలని వైద్యులు పేర్కొంటున్నారు. లేని యడల చనిపోతుందని చెప్పాడంతో తల్లి దండ్రులు లబోదిబో అంటూ బోరుమని రోధిస్తూ మానవతావాదుల ఆర్థిక సహాయం కోసం దీనంగా ఎదురుచూస్తున్నారు.

## కేంద్రంలో ప్రజల న్యాయమైన

# హక్కుల సాధనకు పోరాడిన నామ

### రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

వైరా/కొణిజర్ల , ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి ): లోకసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా వైరా అసెంబ్లీ నియోజకవర్గం కొణిజర్ల మండలానికి చెందిన ముఖ్య నాయకుల సమావేశం శనివారం సాయంత్రం జరిగింది. మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి బానోత్ మదన్ లాల్ నాయకత్వాన ఏర్పాటైన ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ మహానేత కేసీఆర్ పదేళ్ల సుపరిపాలనలో కరెంట్, సాగు, తాగునీళ్లు,నిధులకు ఏ మాత్రం కరువు లేదుఅని, రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను 59వేల కోట్ల నుంచి 3లక్షల కోట్ల కు తీసుకుపోయారు. కొత్తగా 23జిల్లాలు ఏర్పాటు చేసి మొత్తం 33జిల్లాలతో ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత చేరువ చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో బ్రహ్మాండంగా అభివృద్ధి చేశారు. గ్రామ పంచాయతీల అత్యుత్తమ పనితీరుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పురస్కారాలలో సింహభాగం మన తెలంగాణాకే వచ్చాయి, ప్రధాని నరేంద్ర మోడీ సొంత రాష్ట్రం గుజరాత్ కు ఒక్కటంటే ఒక్క అవార్డు కూడా రాలే ఖమ్మం జిల్లా నుంచి 2014,18 ఎన్నికలలో బీఆర్ఎస్ పెద్దగా సీట్లు గెల్వకున్నా కూడా కేసీఆర్ పదవులు,నిధులిచ్చే ఎంతో గొప్ప మనస్సు చాటుకున్నారు. కాంగ్రెస్ పాలకులపై ప్రజలు పెట్టుకున్న ఆశలు రోజురోజుకు వమ్ము అవుతున్నాయి అని, ఎన్నికల సందర్భంగా ఆ పార్టీ ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కటి కూడా అమలు కావడం లేదు, తాము ఏమీ చేసేదీ లేదు,ఏమీ కూడా చేయలేం, రాష్ట్రానికి కేసీఆరే సరైన నాయకుడు,పాలకుడు అని కాంగ్రెస్ నాయకులే చెప్పకనే చెప్పారు. కాంగ్రెస్ నాలుగు నెలల పాలనలోనే రాష్ట్రాభివృద్ధి కుంటుపడింది,వెనక్కిపోయింది. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు నాలుగు నెలల కిందట ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని నిలదీయాలిఅని పిలుపునిచ్చారు.తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి రావాలంటే లోకసభ ఎన్నికల్లో మన అభ్యర్థి నామ నాగేశ్వరరావుకు ఘన విజయం చేకూర్చడం ద్వారా ఖమ్మం నుంచే గట్టి పునాది వేయాలి నామ గొప్ప నాయకుడు,ఆయన స్థాయి నాయకుడు ఇతర పార్టీలలో లేరు, అందుకే కాంగ్రెస్ ఇప్పటిదాకా తమ అభ్యర్థిని ప్రకటించలేదు.తెలంగాణ ప్రజల న్యాయమైన హక్కుల సాధనకు నాగేశ్వరరావు పార్లమెంటులో రాజీ లేని పోరాటాలు చేశారు. మనమందరం సంఘటితంగా ముందుకు సాగుతూ బలమైన నాయకుడు నామకు ఘన విజయం చేకూర్చుదాం అని ప్రజలకి నాయకులకి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు

# గెలుప కాంక్షిస్తూ యువ చోప్రాలు

**బోనకల్ ,ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి:** భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు ఖమ్మం జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అనంత ఉపేందర్ గౌడ్ ఆదేశాల మేరకు బోనకల్ మండలంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు కాలసాని పరుశురాం బిజెపి మండల అధ్యక్షుడు వీరపనేని అప్పారావు ఆధ్వర్యంలో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు విజయాన్ని కాంక్షిస్తూ యువ చోప్రాల్ కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. మండలంలోని యువతతో గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షుడు కాలసాని పరశురాం మాట్లాడుతూ మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణం స్వీకారం





చేయబోతున్నారని,కేంద్రంలో 400 పేజీలకు పార్లమెంటు స్థానాలు గెలుచుకుంటుందనీ, అందులో మనం ఖమ్మం పార్లమెంట్ అభివృద్ధి కొరకు మన అభ్యర్థి తాండ్ర వినోద రావు కి ఓటేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని గెలిపించవలసిందిగా ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరు సురేష్ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి జంపాల రవి , మండల ప్రధాన కార్యదర్శి గంగుల నాగేశ్వరావు ,ఆళ్లపాడు గ్రామ అధ్యక్షుడు దొంతబోయిన వెంకటరావు,యువ మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికులకు గ్లౌజులు, షూస్ పంపిణీ చేసిన మున్సిపల్ కమిషనర్ వేణు

వైరా, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి ): వైరా మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు శనివారం మున్సిపల్



కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వేణు గ్లౌజులు, షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వేణు మాటా ్లడుతూ ప్రతి ఒక్క పారిశుద్ధ కార్మికుడు గ్లౌజులు షూస్ ధరించి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ అధికారి సైదులు పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తుమ్మల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన 16 వ డివిజన్ కార్పొరేటర్

**ఖమ్మం అర్బన్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి**

ఖమ్మం తుమ్మల క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినా 16 డివిజన్ కార్పొరేటర్ మేదారపు వెంకటేశ్వర్లు పార్టీలోకి కండవా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు పువ్వాలా దుర్గాప్రసాద్ ఈ కార్యక్రమంలో మందడపు బ్రహ్మ రెడ్డి, మందడపు మనోహర్, మలిది జగన్,పోట్ల వీరేందర్,చావా నారాయణరావు, కొప్పెర ఉపేందర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

## నల్లమోతు రవికుమార్‌ను పరామర్శించిన తుమ్మల

ఖమ్మం ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి : కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువజన నాయకులు నల్లమోతు రవికుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలిసి వారు ఖమ్మం పట్టణంలోని కిమ్స్ హాస్పిటల్ లో వైద్య సేవల నిమిత్తం నిమిత్తం ఉన్నారని తెలుసుకొని హాస్పిటల్ కు స్వయంగా వెళ్లి వారిని పరామర్శించిన వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరావు ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్,రాయల నాగేశ్వరావు, బాలసాని లక్ష్మీనా రాయణ, అబ్దుల్ రషీద్,పోట్ల వీరేందర్,చావా నారాయణరావు, కమతం రామకృష్ణ,పుచ్చకాయల వీరభద్రం, గజ్జెలి వెంకన్న, బమ్మిడి శ్రీనివాసరావు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పంచాయతీరాజ్ అధికారులు

కారేపల్లి, ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి: వచ్చే నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ బూత్ ఏర్పాట్లను శనివారం జిల్లా పంచాయతీ రాజ్ ఎస్ ఈ చంద్రమౌళి పరిశీలించారు. సింగరేణి మండల పరిధిలోని గాంధీనగరం, విశ్వనాథపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ బూత్ కి సంబంధించిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లకు విడివిడిగా మూత్రశాలలు, మంచినీరు, పోలింగ్ కేంద్రాలలో విద్యుత్ సౌకర్యం, ప్రాథమిక వైద్య సిబ్బంది తదితర మౌలిక వసతులు వంటివి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట వైరా పిఆర్ డిఈ కరుణాకర్ తదితరులు ఉన్నారు.



## చైర్మన్ ను కలిసిన పాస్టర్లు

కారేపల్లి, ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి: సింగరేణి మండలానికి చెందిన పాస్టర్లు, జిల్లా సంఘం నాయకులు తన్నీరు మధుసూదన్ ఆధ్వర్యంలో ఖమ్మంలో క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేట్ చైర్మన్ దీపక్ జానును శనివారం కలిసి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ క్రిస్టియన్స్ కి రావలసిన నిధులు పొందుకోలేక పోతున్నారని మీరంతా ఐక్యత కలిగి మీకు రావలసిన నిధులు రిలీజ్ చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. చర్చి నిర్మాణం కొరకు, కమిటీ హాల్స్, సమాధుల దొడ్డి, క్రిస్టియన్స్ పొందుకోలేక పోతున్నామని, అందరూ ఒక తాటిమీద ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర, జిల్లా నాయకులు రమేష్ బైడెన్, ప్రసాద్ చౌదరి, రామ్మూర్తి నాయక్, జకరయ్య, జిల్లా నాయకులు ప్రేమ్ సాగర్, విలియం కేరి, పాల్ రాజ్ ,జాషువా, లాజర్, జయరాజ్, డేవిడ్ రాజ్, జాను, యోహాన్, ఏబు తదితరులు పాల్గొన్నారు.

## వెంకయ్యను పరామర్శించిన తాండ్ర

**మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన**

చింతకాని. ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి ) : బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు నామినేషన్ కార్యక్రమానికి శుక్రవారం నరసింహ పురం నుంచి ఖమ్మం వెళుతుండగా వెంకటపాలెం-ఖమ్మం మధ్యలో ద్విచక్ర వాహన లు ఢీకొట్టుకోవడం జరిగింది ఈ ఘటనలో నరసింహపురం గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త లోయ వెంకయ్య కు కాలు పాదం దగ్గర ఇరిగిపోవడంతో వెంటనే ఖమ్మం ప్రవేట్ హాస్పిటల్ కి తరలించారు జరిగిన ఘటన విషయం తెలుసుకున్న పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెంకయ్యను పరామర్శించారు జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు వెంకయ్యకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు పరామర్శించిన వారిలో మధిర నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి విష్ణువర్ధన్ రెడ్డి స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు

## గురుకుల పరీక్షా ఫలితాల్లో ఉషోదయ ప్రభంజనం

ఏన్కూర్,ఏప్రిల్ 20 ప్రజాజ్యోతి

ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఐదో తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఏనుకూరులోని శ్రావణి కిరణ్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఉషోదయ పాఠశాలలో 91 మందికి గాను 83 మంది విద్యార్థులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ పాఠశాల అర్హత సాధించి ప్రభంజనంసృష్టించారు.ముఖ్యంగా ఏనుకూరులోని బాలుర గురుకుల పాఠశాలలో 16 మంది వైరాలోని బాలికల పాఠశాలలో 27 మంది అర్హత పొందారు. మిగిలిన 40 మంది విద్యార్థిని విద్యార్థులంతా వివిధ పాఠశాలలో సీట్లు సాధించడం విశేషం.గత 20 సంవత్సరాలుగా వీరి ఆధ్వర్యంలో నడుస్తున్న నవోదయ గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఎంతోమంది విద్యార్థులు సీట్లు సాధించడం అందరికీ తెలిసిన విషయమే. ప్రతి సంవత్సరం ఎంతో మంది పేద విద్యార్థులను గురుకుల ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించే విధంగా శిక్షణ ఇస్తూ కృషి చేస్తున్నటువంటి పాఠశాల యాజమాన్యానికి తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. దీంతోపాటు ఈ పాఠశాలలో చదివి గురుకుల ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శిక్షణ ఇచ్చి తీర్చి దిద్దిన ఉపాధ్యాయులను మండల ప్రజలు అభినందించారు.

## మదర్ థెరిస్సా ఆశ్రమంలో ప్రతిభా రెడ్డి జన్మదిన వేడుకలు

ఖమ్మం, ఏప్రిల్ 20,(ప్రజాజ్యోతి):

బల్లేపల్లి గ్రామ పరిధిలోని మదర్ థెరిస్సా ఆశ్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు చల్లా ప్రతిభా రెడ్డి జన్మదిన వేడుకలు మానసిక రోగులు, దివ్యాంగుల సమక్షంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మానసిక రోగులకు దుప్పట్లు, పండ్లు, జ్యూస్ లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతిభా రెడ్డి మాట్లాడుతూ నేను ప్రతి పుట్టిన రోజు ఏదో ఒక ఆశ్రమంలో అనాథలు, వృద్ధాశ్రమాలు, మానసిక రోగుల సమక్షంలో జరుపుకుంటానని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆడంబరాలకు పోకుండా ఇలాంటి ఆశ్రమాల్లో అభాగ్యులకు ఒక్కరోజైన సంతోషాన్ని కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా ఆశ్రమ ఇన్చార్జి జయరాజు, మల్లీశ్వరి, ప్రశాంతి, సరోజిని, మంజుల, భవ్య,ప్రమీల, స్వాతి కవిత, ఉపేందర్, ఉదయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**వ్యయ ఖర్చు ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన**

# ఎన్నికల వ్యయ పరిశీలకులు

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 20 ప్రజాజ్యోతి

వ్యయ ఖర్చుల లెక్కలు పకడ్బందీగా చేపట్టాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకర నంద్ మిత్రాలు అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ బృందాలకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో వ్యయ పరిశీలకులు పాల్గొని, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల్లో ధన, మద్యం, ప్రలోభాల నియంత్రణ కు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. లోకసభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థికి రూ. 95 లక్షల ఖర్చు పరిమితి ఉందన్నారు. అభ్యర్థి నామినేషన్ వేసినప్పటి నుండి ఖర్చు అభ్యర్థిఖాతాలో చూపాలన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, రేడియో, సోషల్ మీడియా తదితర మాధ్యమాల్లో ప్రచార ఖర్చుంతా పరిగణ లోకి తీసుకోవాలన్నారు. ర్యాలీలు, సభలు, వాహనాల ద్వారా ప్రచారంపై నిఘాపెట్టాలన్నారు. ప్రచారానికి, వివిధ అనుమతులకు అయిన ఖర్చు అభ్యర్థికి తెలియజేయాలని, ఖర్చు రిజిస్టర్లు అభ్యర్థులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని, అభ్యర్థుల ఖర్చుకు సంబంధించి షాడో రిజిస్టర్లు నిర్వహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆటో , మోటార్ సైకిల్ ఢీ

**ఐదుగురు విద్యార్థులకు గాయాలు**

కారేపల్లి, ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి: సింగరేణి మండలంలోని కారేపల్లి ఇల్లందు రహదారి మార్గంలో ఓసి సమీపంలో బైపాస్ రోడ్డు వద్ద విద్యార్థుల ఆటోకు మోటార్ సైకిల్ ఢీకొనడంతో ఆటో రహదారి దిగిపోవటం వలన ఐదుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఆటోలో భాగ్యనగర్ తండా కు చెందిన ఆరుగురు విద్యార్థులు ప్రయాణం చేస్తున్నారు. ప్రతిరోజు ఇల్లందు ప్రైవేట్ పాఠశాలకు వెళుతూ ఉంటారు భాగ్యనగర్ తండా కు చెందిన రాకేష్ కు ఆటో ఇల్లందు నుండి విద్యార్థులను తీసుకొస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ఢీకొనగా ఆటో రహదారి కిందికి దిగిపోయింది, దీంతో ఆటోలో ఉన్న నలుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి మోటార్ సైకిల్ నడుపుతున్న వ్యక్తికి కూడా తీవ్ర గాయాలయ్యాయి గాయాల పాలైన విద్యార్థులను ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స చేస్తున్నారు. ప్రమాద సంఘటన గూర్చి కారేపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు స్థానికులు తెలిపారు.

## ట్యూషన్ మాస్టర్ కు సన్మానం

ఏన్కూరు ఏప్రిల్ 20: ప్రజాజ్యోతి

మండల పరిధిలోని తూతకలింగన్నపేట గ్రామానికి చెందిన ట్యూషన్ మాస్టర్ జుజ్జూరి కృష్ణమాచారిని ఆ గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం సన్మానించారు. ఈ గ్రామానికి చెందిన 12 మంది విద్యార్థులు గురుకుల విద్యాలయ ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష రాయగా శుక్రవారం ప్రకటించిన ఫలితాల్లో 12 మంది వివిధ గురుకుల విద్యాలయాల్లో సీట్లు సాధించారు. దీంతో గ్రామస్తులు ట్యూషన్ మాస్టర్ కృష్ణమాచారిని సన్మానించారు. విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు.ఇదే గ్రామానికి చెందిన రుద్రాక్షల నాగాచారి, నరసింహ చారి, సత్యనారాయణ చారి కుటుంబాలకు చెందిన ఏడుగురు పిల్లలకు వరుసగా గురుకుల విద్యాలయాల్లో సీట్లు రావడం తో వారు కృష్ణమాచారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం తోట వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు శౌరి ,సత్యవతి ,పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ రుద్రాక్షల నాగాచారిరుద్రాక్షల నరసింహాచారి ,రుద్రాక్షలు సత్యనారాయణచారి, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.



## సెప్టిక్ ట్యాంకులో పడి ఆంబోతు, ఆవు మృతి.

కారేపల్లి, ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని కొత్త తండా గ్రామపంచాయతీ పరిధిలోగల మాదారం డోలమైట్ టౌన్షిప్ నందుగల సెప్టిక్ ట్యాంకు యందు ఆంబోతు, ఆవు పడిపోయి మృతి చెందాయి. గుంపెల్లగూడెం గ్రామానికి చెందిన ఆంబోతు, కొత్త తండా గ్రామానికి చెందిన భూక్య ఇందిలాకు చెందిన ఆవు నాలుగురోజుల క్రితం మేత కోసం బయటికి వెళ్లాయి మేతమేసుకుంటూ ఆంబోతు, ఆవు ప్రమాదవశాత్తు సెప్టిక్ ట్యాంక్ లో పడిపోయి చనిపోయాయి.సెప్టిక్ ట్యాంక్ వద్ద సరైన రక్షణ చర్యలు మైన్స్ యాజమాన్యం తీసుకోకపోవడంతో నోరులేని మూగజీవాలు అందులో పడి చనిపోయాయని స్థానికులు భావిస్తు న్నారు. కొత్త తండాకు చెందిన ఇందిరా ఆవును కిరాయికి తీసుకువచ్చి వ్యవసాయం చేస్తున్నాడు. మృతి చెందిన ఆవు 40 వేల రూపాయలకు పైగా ధర పలకనున్నది, మైన్స్ యాజమాన్యం బాధిత రైతుకు సహకారం ఇవ్వాలని ప్రజల కోరుతున్నారు.

# బతుకమ్మ చీరలకు నిధులు 50 కోట్లు

## విడుదలపై సీఎంకి , మంత్రిలకు కృతజ్ఞతలు తెలిపిన కమర్తపు మురళి



ఖమ్మం ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు మూడు సంవత్సరాలుగా బతుకమ్మ చీరలకు సంబంధించిన బకాయిలను సిరిసిల్ల మరమగ్గాల వారికి చెల్లించవలసినవి దాదాపు 300 కోట్ల ఉన్నాయని 2020 నుంచి 2024 వరకు మినిమం నాలుగు సంవత్సరాలు బతుకమ్మ చీరలు తీసుకోవడమే గాని వారికి బిఆర్ఎస్ ప్రభుత్వం బాకీలు చెల్లించలేదని అట్టి బాకిలలో 50 కోట్ల లను సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో నిధులు విడుదల చేశారని అందుకని వారికి తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి పద్మశాలి బంధుమిత్రులు మరియు చేనేత కార్మికుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . సకాలంలో మిగతా బాకీలను కూడా చెల్లిస్తారని సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని అన్నారు . కాబట్టి చేనేత కార్మికులందరూ అధైర్య పడద్దని పేర్కొన్నారు . అలాగే గత ప్రభుత్వంలో ఆగిపోయిన చేనేత బంధు గాని , చేనేత బీమా గాని , చేనేత భరోసా గాని , త్రిఫ్ట్ స్కీం కు సంబంధించిన బకాయాలను కూడా చేనేత కార్మికులకు చెల్లించే విషయంలో ప్రస్తుత ప్రభుత్వం వెన్నుదండగా ఉంటదని ఆకాంక్షిస్తున్నామని అన్నారు .




# దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ పాదాలు బహుకరణ

ఖమ్మం ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి

రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారు గట్టయ్య సెంటర్ లో గల రోటరీ కమ్యూనిటీ సర్వీస్ సెంటర్లో శనివారం 25 మంది దివ్యాంగులకు జైపూర్ పరిజ్ఞానంతో తయారుచేసిన కృత్రిమ పాదాలను ఉచితంగా పంపిణీ చేశారు . అమెరికాలోనే దేశరాజు రవి మరియు శైలజ ఖమ్మం జిల్లా ఎన్నారై ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం చేసినారు . ఈ సందర్భంగా దీనికి సహకరించిన దొడ్డపనేని హరినాథ్ (యుఎస్ఏ) అభినందించినారు . అమెరికాలో స్థిరపడిన మాతృదేశాన్ని మర్చిపోకుండా సహాయం చేస్తున్న దాతలను వక్తులు కొనియాడారు . ఈ పంపిణీ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కే వెంకటరెడ్డి , డీఎన్ఎఫ్ చైర్మన్ బోనాల రామకృష్ణ , ప్రతినిధి బైయ్యన బాబురావు , రోటరీ ట్రస్టు కార్యదర్శి దొడ్డపనేని సాంబశివరావు , కో ఆర్డినేటర్ పసుమర్తి రంగారావు , కార్యదర్శి పి.ముత్తయ్య , ఐ.రామకృష్ణ , బి.సుధాకర్ పాల్గొన్నారు .

# ఘనంగా నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

బోనకల్, ఏప్రిల్ 20,ప్రజా జ్యోతి:

విజినరీ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించడం జరిగినది. కేక్ కటింగ్ చేసి తమ ప్రియతమ నాయకుడు నిండు నూరేళ్లు పూర్తి చేసుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ. 40 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా తెలుగుదేశం పార్టీలో పనిచేస్తూ పార్టీని అంచెలంచెలుగా అభివృద్ధి పరిచి సమిష్టి రాష్ట్రంలో 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి హైదరాబాద్ లాంటి నగరాన్ని మహానగరంగా తీర్చిదిద్దారని, ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ కు ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి అమరావతి లాంటి రాజధాని కి పునాది





వేసిన దార్శికుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు అన్నారు. ఏడుపదుల వయసులో కూడా ఇప్పటికి రోజుకు 18 గంటలు పనిచేస్తూ.. రాష్ట్ర భవిష్యత్తును కోసమే పని చేసే నాయకుడని ఉన్నారు రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో అత్యధిక మెజార్టీతో గెలిచి ప్రభుత్వము ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నందమూరి సత్యనారాయణ సాధినేని హనుమంతరావు, మైనేని రవికుమార్, తుళ్లూరు కొండలరావు, పాపినేని వెంకటయ్య, సాధినేని కొండల రావు మండేపూడి గోర్కె, సాధినేని సీతారామకృష్ణ, యనమద్ది ఆదయ్య, రావూరి మంగయ్య, మండేపూడి మోహన్ రావు, పంది వెంకట్రావు, మామిళ్ళ కొండలరావు కంచర్ల చిన్నప్ప, ఆలేటి చంద్రయ్య, తూము పురుషోత్తం రావు, పారుపల్లి అజయ్ గోస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కారు గ్యారేజ్ లోనే ఉంది...

- కారు స్పీడు లేదు.. గులాబీ జెండా ఎగిరింది లేదు
- రసమయి మొదట నీ ఎత్తు కొలుచుకొని పొన్నం ను విమర్శించు
- నీ అహంకారమే మానకొండూరులో నీ ఓటమి
- ఆరు గ్యారెంటీలే మళ్లీ ఎంపీ స్థానాలను గెలిపిస్తాయి
- కాంగ్రెస్ పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి



ఎల్కతుర్తి, ఏప్రిల్20 (ప్రజా జ్యోతి): కారు ఇంకా గ్యారేజీ లోనే ఉంది కారు స్పీడ్ పెరిగింది లేదు గులాబీ జెండా ఎగిరింది లేదు కానీ బిఆర్ఎస్ నాయకులు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి విమర్శించారు. మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలి వద్ద జరిగినటువంటి బి.ఆర్.ఎస్ రోడ్ షో కార్యక్రమంలో బోయిని పల్లి వినోద్ కుమార్ మాట్లాడినటువంటి మాటలలో కరీంనగర్ ను నేనే అభివృద్ధి చేశాను అనడం విడ్డూరంగా, హాస్యాస్పదంగా ఉందని అన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రణాళిక చైర్మన్ గా ఉండి కరీంనగర్ పార్లమెంటుకు ఎన్ని నిధులు వచ్చే విధంగా కృషి చేసినారో.. ఐదు సంవత్సరాల కాలం పాటు ఎంపీగా ఉండి ఎన్ని నిధులు తెచ్చారు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రవేశ పెట్టినటువంటి ఆరు గ్యారెంటీలను అధికారం చేపట్టిన 10 రోజుల వ్యవధిలోనే మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణంకు శ్రీకారం చుట్టడంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నప్పటికీ ఆర్టీసీ పైన బురద చెల్లె ప్రయత్నం బిఆర్ఎస్ పార్టీ చేస్తుంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వము మహాలక్ష్మి స్కీం కింద ఒక వెయ్యి 125 కోట్ల రూపాయలను చెల్లించింది గృహ జ్యోతి కింద 200 యూనిట్లు ప్రతి కుటుంబానికి చెల్లిస్తున్న మాట నిలబెట్టుకొని ఇచ్చిన మాట ప్రకారం గా 200 కోట్ల రూపాయలను ప్రజల పక్షాన ప్రభుత్వం చెల్లించింది. మూడో గ్యారెంటీగా రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద గత ప్రభుత్వంలో ఎన్నో ఆంక్షలున్న పది లక్షల రూపాయలతో తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం ఇవ్వాలని సంకల్పంతో ప్రభుత్వం ఏర్పడిన నుండి ఇప్పటివరకు 1089 కోట్ల రూపాయలు చెల్లించింది వంట గ్యాస్ 500 రూపాయలకే చెల్లి ఇస్తామన్న మాటకు ప్రకారంగా ఎల్ పి జి గ్యాస్ వినియోగించుకున్న వినియోగదారులకు ఇప్పటివరకు 89 కోట్ల రూపాయలు చెల్లించింది. ప్రభుత్వం ఏర్పడి ఐదు గ్యారెంటీలు అమలు చేస్తున్నప్పటికీ వాటిని చూసి జీర్ణించుకోలేక వర్షాలు లేక ఎండిపోతున్నటువంటి పొలాలలో ఫోటోలకు ఫోజులిచ్చి రైతులకు న్యాయం చేస్తా ఉన్నాం అనే విధంగా డబ్బా కొట్టుకోవడం కాకుండా గత ప్రభుత్వంలో కూడా ఎండి పొలాలకు ఎంత నష్టపరిహారం చెల్లించారో చెప్పాలి అన్నారు.

మరోసారి రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను నోటికి వచ్చినట్లు మాట్లాడితే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని మానకొండూరు ప్రజలు చీకొట్టిన కూడా రసమయి బాలకిషన్ కు బుద్ధి ఇంకా మారలేదని అన్నారు. మాట్లాడే ముందు ఒళ్ళు జాగ్రత్త పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, బొల్లెపోగు రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రత్నాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హింగే శ్రీకాంత్, హుస్నాబాద్ నియోజకవర్గ సీనియర్ యూత్ నాయకులు అంబాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.